# 17

# పెంతెకొస్తు దినము

## అపొస్తలుల కార్యములు 2

*"కాబట్టి అతని వాక్యము అంగీకరించినవారు బాప్తిస్మము పొందిరి; ఆ దినమందు ఇంచుమించు మూడువేలమంది చేర్చబడిరి" (అపొస్తలుల కార్యములు 2:41).*

పెంతెకొస్తు దినమున ఏమి జరిగినదో మనము ఎలా వివరించగలము (అపొస్తలుల కార్యములు 2)? తెలిసిన ప్రపంచమంతటినుండి వచ్చిన ప్రజలందరు కలిసి ఆ దినమున మూడువేలమంది బాప్తిస్మము పొందారు. ఎంతటి ఆశ్చర్యము! ప్రసంగీకుడు, పేతురు, పరిచయము లేని సువార్తికుడు, రబ్బీ కూడా కాదు. ఆ జనసమూహమునకు ఏమి చెప్పవలెనో అతనికి తెలియదు. పరిశుద్ధాత్మ సరైన మాటలను అతని నోట ఉంచాడు. యేసు ఎవరైయున్నాడో మరియు ఆయన ఏమి చేసాడో అతను వివరించాడు. ఒక ప్రసంగానికి చరిత్ర అంతటిలోనే కలిగిన గొప్ప స్పందన యిది. సిలువ మరియు ఈ ప్రసంగం ద్వారా ఎన్నడు నిర్మించలేని ఆశ్చర్యాన్ని కలిగించే సంఘ స్థాపన నెరవేర్చ బడింది.

అవకాశమునకు దేవుడు ఏమి విడిచిపెట్టలేదు. ఆయన అన్నిటిని ఏకముగా సమకూర్చాడు. పస్కా పండుగ కొరకు వేలమంది యూదులు యెరూషలేముకు వచ్చారు. చాలామందికి, ఇది ఒక మతపరమైన ఒక యాత్ర, వారి జీవితానుభవములో బహుశా ఒక్కసారి మాత్రమే అవకాశం కలిగి ఉంటారు. వారిలో కొంత మంది ప్రజలు పెంతుకొస్తు దినమువరకు *యాభైరోజులు* యెరూషలేములో నిలచియుందురు. ఈ ప్రజలు సమూహములుగా దగ్గరగా కలిసియుందురు. వారు పస్కా పండుగను గూర్చి, సిలువను గూర్చి మరియు ఖాళి సమాధిని గూర్చి మాట్లాడకుండా ఉండలేరు.

ఈలాంటి పస్కాపండుగ ఎప్పుడూ అక్కడా జరగలేదు! జరిగిన దానిని గూర్చి ఆలోచించుటకు దేవుడు ఇశ్రాయేలీయులకు యాభై రోజులు సమయాన్నిచ్చాడు. భూకంపము "వారు పటపట పళ్ళు కొరుకునట్లు" చేసింది (చూడు మత్తయి 27:51–53). ఆరవ గంటనుండి తొమ్మిదవగంట వరకు, ఆ భూమి అంతటా చీకటి కమ్మియున్నది (మత్తయి 27:45; మార్కు 15:33; లూకా 23:44). యేసును సిలువ వేయుటకు దేవుడు ప్రజలను అనుమతించాడు, కాని ఆయన చనిపోవుటను వారు చూచి ఆనందించుటకు ఆయన తిరస్కరించాడు. ఈ సమయము మధ్యాహ్నం 12 గంటలనుండి 3 గంటలవరకు, భయంకరమైన, విచిత్రమైన మరియు విభ్రాంతియైనది! ప్రజలు కదులుటకు చాలా గందరగోళపడ్డారు, కదలకుండా ఉండుటకు చాలా భయపడ్డారు.

"మనము ఏమి చేసామా?" అన్నది అప్పుడు ప్రశ్న. బండలు కదిలించబడినవి. సమాధులు తెరవబడినవి. తెరవబడిన సమాధులలోనుండి గుర్తించబడిన ప్రజలు పునరుత్థానము తర్వాత ఆ ప్రాంతమున నడిచారు (మత్తయి 27:51, 52). యాజకులు దేవాలయములో సేవచేయుచున్నప్పుడు (తొమ్మిదవ గంటయందు), తెర పైనుండి క్రిందికి చినిగినది (మత్తయి 27:51; మార్కు 15:38; లూకా 23:45బి). "ఆయనను సిలువవేయండి!" అని బిగ్గరగా అరచిన మతిచెడినవారు మూర్ఛబోయారు. పాల్గొనినవారు చాలా ఆటంకపరచబడి తికమక పడి రొమ్ము కొట్టుకొన్నారు. రోమా సైన్యాధిపతి, యేసును సిలువ వేయుటకు సహకరించిన ఒక సైనికుడు, ఆయనను "దేవుని కమారుడు"గా ఉన్నట్టు గుర్తించారు (మత్తయి 27:54; మార్కు 15:39).

యెరూషలేమునకు వచ్చియున్న జనసమూహములందరు ఆ *యాభై రోజుల* సమయములో ఖాళీ సమాధినే చూసారు. పిలాతు మరియు యూదుల నాయకులకు యేసు పునరుత్థానుడైనాడని వారికి తెలుసు. వెదుకుటకు ఎవరు పంపబడలేదు. అపొస్తలులు కూడా ప్రశ్నించబడలేదు. శిష్యులు తెలుసుకొనుటకంటే ముందు శత్రువులకు తెలిసింది.

యేసు పునరుత్థానుడైనాడు. నలుబది రోజుల పాటు శిష్యులకు ఆయన కనబడిన తరువాత కూడ ఆయన మరలా చనిపోలేదు (అపొస్తలుల కార్యములు 1:3), ఆయన పరలోకమందున్న తన తండ్రియొద్దకు ఆరోహణమయ్యాడు. మేఘములతో ఆయన కొనిపోబడ్డాడు మరియు ఇప్పుడు దేవునియొక్క కుడిపార్శ్వమున కూర్చొనియున్నాడు (ఎఫెసీయులకు 1:20; కొలస్సయులకు 3:1). ఆయన ఆరోహణం కాకముందు, యేసు శిష్యులతో, "ఆయినను పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చునప్పుడు మీరు శక్తినొందెదరు గనుక మీరు యెరూషలేములోను, యూదయ సమరయ దేశములయందంతటను భూదిగంతములవరకును, నాకు సాక్షులైయుందురని" వారితో చెప్పాడు (అపొస్తలుల కార్యములు 1:8). ఈ వాగ్దానము కేవలము కొన్ని రోజుల తర్వాత, పెంతెకొస్తు దినమున నెరవేరినది.

ఆ సందర్భమున దేవుడు ఒక బలమైన గాలితో వచ్చాడు. అపొస్తలులందరు పరిశుద్ధాత్మతో నింపబడ్డారు. అగ్ని నాలుకలుగా విభాగింపబడినట్లు వారిమీద వాలినది. అపొస్తలులందరు దేవుని యొక్క అద్భుత కార్యములలోని అన్యభాషలతో బోధింపసాగిరి. తరువాత, పెద్ద ప్రసంగములో, *యాభై రోజులకు ముందు* ఏమి జరిగినదో బోధించాడు! తనను వినువారు దీనికి సాక్షులు మాత్రమే కాక నేరముచేసినవారు కూడా అని చెప్పాడు. అతడు వారిని హంతకులని ముద్రవేశాడు - దేవుని యొక్క కుమారుని చంపినవారు! వారు వారి హృదయములో నొచ్చుకొన్నారు. భయముతో వారు ఏడ్చారు. వారు మారుమనస్సుపొందారు. వారి పాప క్షమాపణకొరకు మూడువేలమంది బాప్తిస్మము పొందారు. వారి మార్పుతో, యెరూషలేములో పెంతెకొస్తు దినమున సంఘము ప్రారంభమైనది.

"ఎప్పుడూ చేయని సైనికుల కవాతువలె, ఎప్పుడూ కూర్చొనని పార్లమెంటువలె, ఎప్పుడూ పాలించని రాజులవలె"[1] ఉన్న విషయమును చరిత్ర మనకు బయలు

పరుస్తుంది. యేసు క్రీస్తు యొక్క ఒంటరి జీవితం ప్రభావితం చేసినట్టు మనలను మరేదియూ ప్రభావితము చేయలేదు. ఆ మూడు వేలమంది బాప్తిస్మము పొందుట ఆకస్మికమైనది కాదు. సాతాను తాను తెలివైనవాడనుకొన్నంత తెలివైనవాడు కాదు. సాతానుని తక్కువగా అంచనా వేయకు; సాతానుని ఎక్కువగా కూడా అంచనా వేయకు. తాను దేవునిని చంపగలనని సాతాను అనుకొనియున్నాడా? ఖచ్చితంగా, అది అతనికి తెలుసు, అతను దేవునిని చంపినా, మరణములో దేవునిని అతను ఉంచలేడు. తను గెలిచానని ఊహించుకొన్నాడు, కాని సాతాను తనకుతానుగానే ఓడిపోయాడు.

*సిలువే ...*
*తప్ప మరొక మార్గం లేదు!*

---

సూచన

[1]James Allan Francis, "Arise, Sir Knight," in "*The Real Jesus" and Other Sermons* (Philadelphia: Judson Press, 1926), 123-4.